శనివారం
22మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 114

TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH




## నారా దేవాన్ష్ పుట్టినరోజు

● శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం



**తిరుమల,మార్చి 21అక్షరవిజేత :** టీడీపీ అధినేత చంద్ర బాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు.. సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు

మిగతా 2లో...

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

● వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్ ● ఇంధనశక్తిలో స్వావలంబనకు నిదర్శనమన్న మోడీ



**న్యూఢిల్లీ,మార్చి 21అక్షరవిజేత :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక

మిగతా 2లో...



### మంత్రి ఫరూక్ సతీమణి

# కన్నుమూత

**అమరావతి,మార్చి 21అక్షరవిజేత :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్(69) శుక్రవారం ఉదయం హైదరాబాదులో కన్నుమూశారు. షహనాజ్ మృతి విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రివర్గ సహచరులు మంత్రి ఫరూఖ్ కు ఫోన్ చేసి పరామర్శించారు. మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని సీఎం చంద్రబాబు మంత్రి ఫరూక్ తో ఫోన్లో పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వెల్లడించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అజాత శత్రువుగా రాజకీయరంగంలో ఉన్న ఎన్ఎండి ఫరూక్ కుటుంబ బాధ్యతలు అన్నింటిని ఆయన సతీమణి చూసుకున్నారు.

## నేడు కర్నూలు పర్యటనకు

# పవన్ కళ్యాణ్

- భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం



వివరాలు 2లో

## హనీట్రాప్ వ్యవహారంపై

# దుమారం

● కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ
● సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
● 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్



వివరాలు 2లో



# పోసానికి గుంటూరు కోర్టు బెయిల్

- నేడు విడుదలయ్యే అవకాశం

**గుంటూరు,మార్చి 21అక్షరవిజేత :** వైసీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఊరట లభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు- కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకునేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.గతంలో పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా 2లో...

## విశాఖ మహానగర పాలక సంస్థ

# కొత్త మాస్టర్ ప్లాన్

● భోగాపురం విమానాశ్రయానికి కనెక్టివిటీ
● అవసరమైన మేర రోడ్ల విస్తరణ
● నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి
● విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్ష



**అమరావతి,మార్చి 21అక్షరవిజేత :** నాలుగు నెలల్లో విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు.ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్షించారు. అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్షించినట్లు తెలిపారు. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు- తెలిపారు.

మిగతా 2లో...

## వివేకా హత్య కేసు విచారణలో

# కీలక పరిణామం

● సిబిఐని ప్రతివాదిగా చేర్చాలని సునీత వినతి
● కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్



**హైదరాబాద్,మార్చి 21అక్షరవిజేత :** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో వివేకా కుమార్తె సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ఆమె సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టులో తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో

మిగతా 2లో...




## యాంకర్ శ్యామలకు హైకోర్టులో ఊరట

- అరెస్టేయొద్దంటూ పోలీసులకు ఆదేశాలు

వివరాలు 2లో

## ఎస్సీ వర్గీకరణపై

# ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- చారిత్రక నిర్ణయమని మందకృష్ణ అభినందన



**అమరావతి,మార్చి 21అక్షరవిజేత :** ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం చారిత్రక విజయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలక పాత్ర అన్నారు. 1997-98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ విజయం 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం.

మిగతా 2లో...

# నారా దేవాన్ష్ పుట్టినరోజు

(మొదటి పేజీ తరువాయి)

అల్పాహారాన్ని వడ్డించారు. శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాన్ష్ కూడా భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదాలకు ఒకరోజు అయ్యే ఖర్చును టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. కాగా దేవాన్ష్ బర్త్ డే సందర్భంగా ప్రతి ఏడాది తిరుమలలో ఒక్క రోజు అన్నదానానికి అయ్యే ఖర్చును చంద్రబాబు కుటుంబం విరాళంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే.

## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)


మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతా యుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు. 'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుం ది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘిం చారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

## ఎపిలో డ్రగ్స్, మెడికల్ షాపులపై దాడులు

**- డిజిపి ఆదేశాలతో ఈగల్ బృందాల తనిఖీలు**

**విజయవాడ,మార్చి 21:** ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. మందుల నాణ్యత, రికార్డులను అధికారులు పరిశీలించారు. విజిలెన్స్ ఎస్పీ ఎం.స్నేహిత, డ్రగ్స్ ఏడి నాగమణి రాజమండ్రి తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మెడికల్ గా ఒకే మోతాదులో వినియోగించే సిరఫ్, ఇంజక్షన్లు మత్తు మందులను కొంతమంది యువత అక్రమంగా వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు మత్తుమందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టు-కున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్ ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం. అందుకే డిజేపీ ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామని తెలిపారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సెరఫ్ లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ నిర్వాహిస్తున్నామని ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ తెలిపారు. గుణదల మెడికల్ షాప్ లో ఆకస్మిక దాడులు చేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలి.

## టిటిడి బోర్డు, అధికారులు తిరుమల పవిత్రతను కాపాడాలి: చంద్రబాబు



**అమరావతి:మార్చి 21 :** ఏడుకొండలకు ఆనుకుని ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. టిటిడి బోర్డు, అధికారులు తిరుమల పవిత్రతను కాపాడాలని కోరారు. ఆయన తిరుమలలో మీడియాతో మాట్లాడుతూ.. తిరుమలలో అన్యమ తస్తులు పని చేయకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

విషయంలో గతంలో అక్రమాలు జరిగాయని.. విశాఖలో 600కు పైగా టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నట్లు- చెప్పారు. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు- చేస్తామన్నారు. వైకాపా హయాంలో మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగిందని మంత్రి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ-, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ఎ÷-లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు- చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ఎ÷-లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీ-డీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు- మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు. వైజాగ్ అభివృద్ధిపై సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేశామని చెప్పారు. నాలుగు నెలల్లో మాస్టర్ ఎ÷-లాన్ పక్కగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. 22ఏ భూములు, తాగు నీటి సమస్యలు, బీచ్ క్యారీడర్, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చాలా కాలంగా అనకాపల్లి, గాజువాక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి మంత్రి నారాయణ ఆమోదం తెలిపారని కొణతాల రామకృష్ణ అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేయడం మంచిదేనని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని రోడ్లకు పక్కన చిన్న చిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీటికి సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణను కోరామని అన్నారు. అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్ష విస్తృతంగా చేయాలని చెప్పామని పల్లా శ్రీనివాసరావు అన్నారు. విజన్ 2047పై ఫోకస్ పెట్టినట్లు-గానే వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖా చాలా కీలకమని అన్నారు. వైజాగ్ మాస్టర్ ఎ÷-లాన్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ సెట్ రైట్ చేయాలని కోరామన్నారు. వీఎంఆర్డీఏ నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి భూములు ఇచ్చి పదిశాతం వరకు ఉచిత వైద్యం చేయాలని చెప్పామని.. అది జరగడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

## నేడు కర్నూలు పర్యటనకు పవన్ కళ్యాణ్

**• భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం**



**కర్నూలు,మార్చి 21:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ శనివారం రోజు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు.. కర్నూలు జిల్లా పర్యటనకు ఉదయం 9 గంటలకు ప్రారంభమై.. తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో పవన్ కల్యాణ్ పర్యటన ముగియనుంది.. ఉదయం 9.05 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి ఉదయం 9.45 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకోనున్నారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి పూడిచెర్ల చేరుకోనున్నారు పవన్.. పూడిచెర్లలో ఫారంపాండ్స్ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఓర్వకల్లు మండలం పూడిచర్లలో రైతు సూర రాజన్న పొలంలో ఫారం పాండ్‌కు భూమి పూజ చేయనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు కలెక్టర్. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు-, భద్రత గురించి ఎస్పీతో చర్చించారు. సుమారు సభకు 4వేల మంది వరకు హాజరు కానున్నారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, పూడిచర్లలో ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత కర్నూలు ఎయిర్ పోర్టు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లనున్నారు.

## వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

విచారణలో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నా.. పురోగతి ఏమీ లేదని సునీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14న అర్ధరాత్రి ఈ హత్య చోటు-చేసుకుందని.. సీబీఐ అధికారులు విచారణ చేపట్టి ఇప్పటికే రెండు ఛార్జిషీట్‌లు దాఖలు చేశారన్నారు. ఇంకా సీబీఐ కోర్టులోనే విచారణ కొనసాగు తోందని.. దీన్ని ఆరు నెలల్లోగా ముగించేలా కోర్టును ఆదేశించాలని హైకోర్టును కోరారు. సీబీఐ అధికారులు ఇప్పటికే కొన్ని పత్రాలకు సంబంధించి హార్డ్ డిస్క్‌లో ప్రతివాదుల తరపు న్యాయవాదులకు ఇచ్చారనీ.. అయితే, హార్డ్‌డిస్క్‌లో ఉన్న కాపీలు ఓపెన్ కావడంలేదు గనక నేరుగా ప్రింటింగ్ ప్రతులు కావాలని వారు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, లక్షల సంఖ్యలో పేజీలు ఉండటంతో ప్రింటింగ్‌కాపీలు ఇవ్వడం కుదరదు గనక హార్డ్ డిస్క్‌లను ఓపెన్ చేయాలని సీబీఐ అధికారులు చెబుతుండటంతో.. దాదాపు 15 నెలలుగా విచారణ ముందుకు సాగడంలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు- తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు- ఈ కేసులో నిందితులందరికీ నోటీ-సులు వ్యక్తిగతంగా నోటీ-సులు ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## యాంకర్ శ్యామలకు హైకోర్టులో ఊరట

**• అరెస్టేయొద్దంటూ పోలీసులకు ఆదేశాలు**




**హైదరాబాద్,మార్చి 21 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టులో ఊరట దక్కింది.. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసినందుకు ఇటీవల హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం విదితమే. దీనిపై హైకోర్టును ఆశ్రయించారు శ్యామల.. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత.. శ్యామలను అరెస్టు చేయవద్దంటూ పోలీసులను ఆదేశించింది.. దీంతో, ఆమెకు బిగ్ రిలీఫ్ దక్కినట్టు- అయ్యింది.. ఇదే సమయంలో.. విచారణకు సహకరించాలని యాంకర్ శ్యామలను ఆదేశించింది హైకోర్టు.. సోమవారం నుండి పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది.. ఇక, నోటీ-సు ఇచ్చి విచారణ కొనసాగించవచ్చు అని తెలంగాణ హైకోర్టు పేర్కొంది.. కాగా, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు శ్యామలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన విషయం విదితమే.. శ్యామలతో పాటు- బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసులు పెట్టారు పోలీసులు.. ఇప్పటికే ఈ కేసులో యాంకర్ విష్ణుప్రియ, రీతూచౌదరిని గురువారం రోజు పోలీసులు సుదీర్ఘంగా ప్రశ్నించిన విషయం విదితమే..

## పోసానికి గుంటూరు కోర్టు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

పలు చోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు వైసీపీ నేత మూడు సార్లు అరెస్ట్ అయి రిమాండ్ విధించగా.. మూడు సార్లు కూడా ఆయనకు బెయిల్ లభించింది. జైలు నుంచి బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా సీఐడీ పీటీ వారెంట్ వేసి పోసానిని అదుపులోకి తీసుకుని గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. అందులో భాగంగా గుంటూరు కోర్టు ఆయనకు ఈనెల 23 వరకు రిమాండ్ విధించింది. అంతే కాకుండా ఒకరోజు సీఐడీ కస్టడీకి కూడా కోర్టు అనుమతించింది. ఇప్పుడు తాజాగా గుంటూరు సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయితే రాష్ట్రంలో పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోదు అయిన నేపథ్యంలో ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ- వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా లేక బెయిల్‌పై విడుదల అవుతారా అనేది దానిపై ఉత్కంఠ నెలకొంది. రేపు (శనివారం) ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

**• కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ**

**• సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్**

**• 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్**



**బెంగళూరు,మార్చి 21:** కర్ణాటకలో మంత్రులు సహా అనేక మంది ముఖ్యనేతలే లక్ష్యంగా కొనసాగుతోన్న 'హనీ ట్రాప్'వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. దీనిపై శుక్రవారం కర్ణాటక అసెంబ్లీ దద్దరిల్లింది. సమావేశాల వేళ ప్రతిపక్ష భాజపా నేతలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దాంతో సభా కార్యక్రమాలకు అడ్డుపడిన 18 మంది భాజపా ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం.. వేటుకు గురైన సభ్యులు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి ప్రవేశించకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. ఈ సమయంలో వారికి రోజూవారీ భత్యాలు కూడా అందవు. ఇక సస్పెండైన ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తరలించారు. దీనిపై బిజెపి తీవ్రంగా స్పందించింది. విచారణ కోరితే సస్పెన్షన్ వేటు వేయడం, అదికూడా ఆరునెలలు వేయడం దారుణమన్నారు. సిద్దరామయ్య నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం నిజాలు దాస్తోందని విమర్శించారు. సంచలనంగా మారిన 'హనీ ట్రాప్' వ్యవహారాన్ని శుక్రవారం సభలో భాజపా నేతలు లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభమైతే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకు పోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాం శమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటున్నారని పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయం వైపే నిలబడ్డారు. ఇచ్చిన మాట కోసం ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1996లో మహాసభకు వచ్చి ఎస్సీ వర్గీకరణకు తొలిసారి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషిచేశారు. చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకొని 1997లో పాదయాత్ర ప్రారంభించా. మోదీ, అమిత్ షా, వెంకయ్య, కిషన్ రెడ్డి.. మాకు అండగా నిలిచారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారు. జగన్ అధికారంలో ఉంటే గనక ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకూ జగన్ మాకు అనుమతి ఇవ్వలేదు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైకాపా ఇంకా చెప్పలేదు. చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.

# చిరు సత్కారం అందుకున్న సినీ నటుడు మహర్షి రమణ...

**అక్షర విజేత కోటనందూరు.:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు గ్రా మంకు చెందిన సినిమానటుడు మహర్షి రమణ విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఆంధ్ర యూనివర్సిటీ దూరవిద్య డైరెక్టర్ విజయ మోహన్, ప్రొఫెసర్ సిద్దరామయ్య ల చేతుల మీదుగా శుక్రవారం సినీ నటుడు మహర్షి రమణ చిరు సత్కరాన్ని అందుకున్నారు. తన వ్యక్తిగత పనిమీద ఆంధ్రా విశ్వవిద్యాలయానికి వెళ్ళిన ఆయనను దూర విద్య మరియూ ఆన్లైన్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ విజయ్ మోహన్ తన ఛాంబర్ కి పిలిపించి ప్రొఫెసర్ సిద్దయ్య సమక్షంలో సత్కరించారు. మహర్షి రమణ ఇప్పటి వరకూ నటించిన సినిమాలు, ప్రస్తుతం చేస్తున్న సినిమాల గురించి, రాసిన కథల గురించి వారికి వివరించారు.



విజయ్ మోహన్ ఒకప్పటి ప్రముఖ సినీ సంగీత దర్శకుడు టి. చలపతిరావు గారి మనువడు కావడం విశేషం. ఈ కార్య



క్రమంలో ఎస్.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సెలింగ్....కోటనందూరు ఎస్సై రామకృష్ణ

**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు మరియు తుని రూరల్ సర్కిల్ సీఐ జి. చెన్నకేశవరావు ఆదేశాల మేరకు, కోటనందూరు ఎస్ఐ టీ.రామకృష్ణ నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్లకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు గురించి అవగాహన కల్పించారు. అలాగే, తల్లిదండ్రులు తమ పిల్లలు అక్రమంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిబంధన



లను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు మరియు



సంరక్షకులు పోలీసు శాఖకు సహకరించాలని కోటనందూరు పోలీసులు కోరుతున్నారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్లు ..







**ఎడ్యు ఎక్స్ పో ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి....**

**అక్షరవిజేత,భీమవరం :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకను బయటకు తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం త్యాగరాజ భవనంలో సర్ సివి రామన్ స్కూల్ రెండురోజులపాటు ఏర్పాటు చేసిన "ఎడ్యు ఎక్స్ పో" ను మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కొత్త కొత్త ఆలోచనలతోనే వినూత్న ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని అన్నారు.విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేది తల్లిదండ్రుల తోపాటు గురువులేనని, పిల్లల్లో టాలెంట్ను గుర్తించేది వారేనన్నారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల అభిరుచిని పెంపొందించుకోవాలని సూచించారు. విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికితీసి వారి ప్రతిభకు పదును పెట్టడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ మిసైల్ మెన్ ఆఫ్ గా పేరు పొందిన ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. స్కూల్ కరస్పాండెంట్ రవణం వేణుగోపాలరావు మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని, చదువుతోనే సమాజంలో మనిషికి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత మాట్లాడుతూ 140 మంది విద్యార్థులు పలు ప్రాజెక్ట్ లను ప్రదర్శించారని, రెండురోజుల పాటు ఈ సైన్స్ పెయిర్ జరుగుతుందని అన్నారు. సంఘ సేవకులు చెరుకువాడ



రంగసాయి, భీమవరం ఎడ్యుకేషనల్ సొసైటీ కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, మణికంఠ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభపై మాట్లాడారు. సాధన ఉంటే సాధించలేనిది ఏమీ లేదని ఈ విద్యార్థులు నిరూపించారని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు.

# మానవ జీవన మనుగడకు మన పురాణ గాధలు.. రచయిత కలిగోట్ల...









**అక్షరవిజేత,భీమవరం :** మన పురాణ గాథలు యుగాం తం వరకు మానవ జీవన మనుగడకు దోహద పడుతూ ఉంటాయని, శాంతి పథంలో ప్రపంచం ఉండాలంటే మార్గ దర్శకాలని రచయిత విశ్రాంత ఉపాధ్యాయులు కలిగోట్ల గోపాల శర్మ అన్నారు. ఉగాది వేడుకల్లో భాగంగా శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సంస్కార్ స్కూల్లో రామాయణం భాగవత ముఖ్య ఘట్టాలు, భగవద్గీత తెలుగు పద్యాలు ఉగాది కవిత పోటీలను నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ నందమూరి నాగప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడం మనందరి బాధ్యత అని, ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ ఉగాది ప్రాముఖ్యతపై 34 మంది విద్యార్థులకు కవిత పద్య పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి 30న జరిగే ఉగాది వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నందమూరి రాజేష్, ప్రిన్సిపాల్ ఏ సత్యవతి, ఉపాధ్యాయులు కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

# అభిమానులు రక్తదానలు చేసి ప్రాణాలు నిలబెట్టాలి ..





**అక్షరవిజేత,భీమవరం :** యువత సినీ హీరోల అభి మాన సంఘులు తలసేమియా వ్యాది గ్రస్తులకు రక్తదానం చేసి ప్రాణాలను నిలబెట్టాలని హీరో రామ్చరణ్ అభిమాన సంఘం అధ్యక్షులు కే సత్యనారాయణ (ఆకివీడు) అన్నారు.ఏ ఎస్ ఎన్ రాజు తలసేమియా కేర్ సెంటర్ లో 4 గురు బాధితుల కు రక్త మార్పిడి చేసే కార్యక్ర మాన్ని నిర్వహించారు. సత్య నారాయణ మాట్లాడుతూ రక్తహీనతల వల్ల చిన్నారులకు ఈ వ్యాధి వస్తుందని,దీనికి భీమవరంలో తలసేమియా వ్యాది నివారణ సెంటర్ నిర్వహించడం అభినందనీ యమన్నారు. చిరు పవన్ తేజం సేవా సమితి అధ్యక్షుడు ఉండపల్లి రమేష్ నాయుడు, చల్లా రాము మాట్లాడుతూ అభిమాన సంఘాల తరుపున రక్తదానం చేస్తామన్నారు. కేర్ సెంటర్ డైరెక్టర్ అల్లూరి సూర్యనారాయణ రాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈ సెంటర్ లో 60 మంది చిన్నారులు చికిత్స పొందుతున్నారని, స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారని అన్నారు. అనంతరం నలుగురు చిన్నారులకు రక్త మార్పిడి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాణి చంద్ర, డా దుర్గాప్రసాద్, 40 మంది అభిమానులు పాల్గొన్నారు.

# బలుసులమ్మకు ప్రత్యేక పూజలు







**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం):** తాడేపల్లిగూడెం గ్రామ దేవత అయిన బలుసుమ తల్లి అమ్మవారికి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఎమ్మెల్యేకు సాధర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, బొలిశెట్టి రాజేష్, నీలపాల దినేష్, కళ్యాణ రామచంద్రరావు ఉన్నారు. శుక్రవారం సందర్భంగా భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు.

# కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన



**అక్షర విజేత కుప్పం :** కుప్పం నియోజకవర్గంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 26వ తేదీన నుండి 29 వ తేదీ వరకు పర్యటించనునట్లు టిడిపి నేతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారని సమాచారం.టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొవాలనిటిడిపి వర్గాలు పేర్కొన్నాయి

# ఎస్సీవర్గీకరణ సాధించిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



**అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్టు:** శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ నందు 30ఏళ్ల కలను సహకారం చేసి వర్గీకరణను సాధించుకున్న శుభ సందర్భంగా స్థానిక ఎం ఆర్ పి యస్ నాయకులు ఎంఇఎఫ్ నాయకులు కూటమి ప్రభుత్వం నాయకులు వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పాలాభిషేకం చేసి పూలదండలతో నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు ఫలాలు అందినప్పుడు మాత్రమే సమన్యాయం చేసినట్లుగా వారు చెబుతూ ప్రతి ఒక్కరికి కూడా అన్ని రకాల ఫలాలు అందేలాగా అన్ని రంగాల్లో ముందుకు నడిపించే లాగు ఈ వర్గీకరణ చేయడం జరిగిందని తెలియజేశారు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ శుభ సందర్భంగా వర్గీకరణకు అనుకూలంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేల్ల సురేష్ అధికార ప్రతినిధి ప్రసాద్, విజయ్,డేనియల్, సురేష్, ఆశీర్వాదం, దేవపాల్,చిన్ని, రాజు, రవి,నతానియల్,మార్క్ ఎంఇఎఫ్, నాయకులు లక్ష్మయ్య, డేవిడ్,నాగరాజు, లక్ష్మణ్ తెలుగుదేశం సీనియర్ నాయకులు జంకా సుబ్బారెడ్డి, మల్లేష్ బిజెపి నాయకులు మల్లికార్జున వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.

# శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మీ పోలేరమ్మ అమ్మవారి గ్రామ సంచారము...





**అక్షరవిజేత,భీమవరం:** శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మీ పోలేర మ్మ అమ్మవారు పూరి గుడి దగ్గర నుండి ఆరవ రోజు వివిధ రకముల వాయిద్యములతో అమ్మవారి గ్రామ సంచారము ఈ రోజు ఉదయం గం.10-00 గం.ల హౌసింగ్ బోర్డు కూర్మల వారి వీధి రామచంద్రరావు పేట ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆర్టీసీ డిపో వెనకాల కుమ్మరి వీధి మీదుగా పూరి గుడికి చేరుకున్నారు. ఆసాధులు అమ్మ వారిని ప్రతి ఇంటి ముందుకు వొచ్చి దర్శనమీ చ్చారు.భక్తులు యావన్మంది అమ్మవారికి హారతులు సమర్పించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలిగారు.ఈరోజు ఉదయం 7.00 గం.లకు నల్లంగంగాధరం ,శ్రీదేవిదంపతులచే అమ్మవారికి కుంకుమ పూజలు,ప్రసాద వితరణ జరిగినది.

## మార్చ్ 24 తేదీన మండలంలోని అన్ని గ్రామపంచాయతీలందు గ్రామసభలు.....

**మండల అభివృద్ధి అధికారి వెంకటనారాయణ.**

**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ నందు గ్రామ సభలు సోమవారం(24-3-2025) నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి నారాయణ తెలిపారు. వివరములు. పి-4 సర్వే( పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్) స్వర్ణ ఆంధ్ర మిషన్ లో భాగంగా ప్రభుత్వము పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా పి-4 కార్యక్రమం చేపట్టినది. ఆర్థికంగా అణ కారిన కింద స్థాయి 20శాతం జనాభాను పై స్థాయి 10 శాతం మద్దతుతో అభివృద్ధి చేసేందుకు పి-4 ప్రణాళికను సిద్ధం చేసింది. కోటనందూరు మండలంలోని అన్ని పంచాయతీ గ్రామాలలో పి-4 సర్వే నూరు శాతం పూర్తయినది. శనివారం(22-03-2025) నుండి అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు డౌన్లోడ్ చేయబడిన ప్రజల యొక్క సమాచారం నోట్స్ బోర్డులందు అతికించబడును. మరియు సోమవారం(24-03-2025) మండలంలో అన్ని గ్రామ పంచాయతీ లందు గ్రామ సభలు ఉదయం 10:30 గంటల నుండి ప్రారంభమగును. ప్రజలు గ్రామ సభలకు వచ్చి పి-4 సర్వేలందు ఇచ్చిన తమ సమాచారము సరరి యైనదా? లేదా? తెలుసు కొనుటకు అవకాశం కలుగుతుంది. ఒకవేళ సర్వేనందు తాము ఇచ్చినా సమాచారము తప్పుగా నమోదు జరిగిన చో గ్రామ సభలో సరిచేసుకునే అవకాశం కలదు. ప్రజలు గ్రామ సభలకు హాజరైతే పి-4 సర్వే పై అవగాహన కల్పించి, వారిచే క్యూ ఆర్ కోడ్ ఆధారిత పారమును పూర్తి చేయించి, అభిప్రాయాలను తీసుకొనుటకు వీలు ఉంటుంది. ప్రజలు ఈ అవకాశం సద్వినియోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. వెంకటనారాయణ అన్నారు.

## దిరుసుమర్రు చెరువు సమస్యను పరిష్కరించాలి...

**తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందించిన దళిత నాయకులు....**



**అక్షరవిజేత,భీమవరం :**భీమవరం మండలం దిరు సుమర్రు గ్రామంలో చెరువు సమస్యను వెంటనే పరిష్కరిం చాలని దళిత జెఏసి కన్వీనర్ బందెలరాజు,గంటా సుందర్ కుమార్,తలకాయల జాన్ కెనాడి అన్నారు.శుక్రవారం తలసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతిపత్రాన్ని అందజేశారు.వారు మాట్లా డుతూ ఈ చెరువుపై అధి కారులు తక్షణమే స్పందించి సామరస్యంగా పరిష్కరిం చాలని,ఇప్పటికే దళితులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి తక్షణ మే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈదా దానియేలు,కాపా విజయ్ బాబు,బల్ల సురేష్, దళిత నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నేత.దెయ్యాల వెంకట్రావు కుటుంబానికి పరామర్శ

**జనసేన గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ సువర్ణరాజు**



**అక్షర విజేత, దేవరపల్లి :**గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందిన దళిత నాయకులు, టీడీపీ లీడర్ దెయ్యాల వెంకట్రావు కుటుంబాన్ని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు పరామర్శించి, కుటుంబానికి జనసేన పార్టీ తరుపున అండగా ఉంటామని అన్నారు. తెలిపారు. మాట్లాడుతూ.. వెంకట్రావు మృతి టీడీపీ పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు పసుపులేటి ప్రసాద్, మాధవరపు వెంకటేశ్వరరావు, దాసరి శేషు, పోలుమాటి నాని తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులు కు ఎంబార్ కేషాన్ వసతి కల్పించాలి

**జిల్లా ముస్లిం మైనారిటీ నాయకుడు ఎస్.కె అజాద్**



**అక్షరవిజేత,. చింతలపూడి:-**విజయ వాడ విమానాశ్రయం నుండి హాజ్ యాత్రికుల కోసం ఎంబార్కేషన్ వసతి కల్పించాలి అని జిల్లా ముస్లిం మైనారిటీ నాయకుడు sk.అజాద్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.శు క్రవారం చింతలపూడిలో ఆయన మాట్లాడుతూ హజ్ యాత్రి కులు హజ్ యాత్ర చేయడానికి విజయ వాడ నుండి సౌకర్యంగా ఉంటుంది అని,మన రాష్ట్రం నుండి వెళ్ళే వారికి ఎంబార్ కేషన్ వసతి నీ తీసివేయడం ముస్లింలకు అన్యాయం చేసినట్లే అని అజాద్ అన్నారు.వెంటనే మన రాష్ట్రం ప్రభుత్వం,మన రాష్ట్రానికి చెందిన పౌర విమాన సహాయ శాఖ మంత్రి రామోహన్ నాయుడు స్పందించి హజ్ యాత్రికులుకు ఎంబార్ కేషన్ వసతి కల్పిం చాలి అని కోరారు.దీనిపై కేంద్రం పునః ఆలోచన చేయాలని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా చేపట్టిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# 23న రంపచోడవరంలో జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలి ఆదివాసీ జెఏసి

**అక్షరవిజేత, కొయ్యూరు :**ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి వార్షిక ఉద్యమ కార్యాచరణ పై మార్చి 23 న రంపచోడవరం లో జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి గౌరవ సలహాదార్లు కొండగొర్రి ధర్మరావు, అరిక నీలకంఠం,రాష్ట్ర వైస్ చైర్మన్లు మొట్టడం రాజబాబు,మొడియం శ్రీనివాస్ రావు,తెల్లం శేఖర్,బంగారు వెంకటేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, ఏఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామరావుదొర,రంపచోడవరం డివిజన్ కన్వీనర్ పి. కామరాజు జెఏసి కేంద్ర కమిటీ సభ్యుడు మడావి నెహ్రూ,రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కంగాలి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.రాష్ట్రంలో రోజురోజు ఏజెన్సీ ప్రాంతంలో చాపకింద నీరుల గిరిజనేతరల వలసలు పెరుగుతూ ఆదివాసీ సమాజన్ని అణచివేస్తున్నారని, షెడ్యూల్డ్ ప్రాంత సంపదను అక్రమంగా దోచుకుంటూ, పక్కలో బల్లెంలా ఉంటూ ఆదివాసీ చట్టాలను ఆదివాసీ ప్రజా ప్రతినిధులతోనే తొలగించే విధంగా కుట్ర చేస్తున్నారని, ఈ విధానాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి కమిటీలను బలోపేతం చేసుకుంటూ, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం, గిరిజన సలహా మండలి (టీఎంసీల) ఏర్పాటు, టిఏసి భవన్ నిర్మాణం,భూబదాలయింపు నిషేధచట్టం పటిష్టంగా అమలు చేయాలని,ప్రత్యేక ఉప కలెక్టర్ (గిరిజన సంక్షేమం) కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి వారితో పని చేయించాలని. పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించి, పునరావాసం కల్పించినప్పుడే వారిని తరలించాలని,భూ సేకరణలో జరిగిన అక్రమాలపై ప్రత్యేక విచారణ కమిషన్ వేయాలని, పీసా భవనాలు నిర్మించి, నిధులు కేటాయించాలని ఇలా పలు డిమాండ్లతో ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశానికి రాష్ట్ర కమిటీతో పాటు శ్రీకాకుళం, మన్యం పార్వతీపురం , అల్లూరి సీతారామరాజు , ఏలూరు జిల్లాల కమిటీ సభ్యులు, మరియు రంపచోడవరం డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.




# ఎవరికి వారే యమునా తీరే

**మండల కేంద్రంలో వైద్య సేవల దుస్థితి పట్టించుకోని ఉన్న తాధికారులు**

**అక్షరవిజేత ,కొయ్యూరు :**గర్భిణీ స్త్రీలకు ఖచ్చితమైన డెలివరీ తారీకు నిర్ధారించకపోవడం,అనుదినము సంబంధిత వైద్య సిబ్బంది పర్యవేక్షణ లోపం, గర్భిణీలకు సరైన అవగాహన కలిగించకపోవడం వలన అనుకోకుండా డెలివరీలు అవుతున్నాయి.ఈ నెలలో మారుమూల లోయల పాలెం గ్రామానికి చెందిన డిప్పల నిర్మల అనే గర్భిణీ మహిళ, శనివారం పాడు గ్రామానికి చెందిన గిమ్మెల లింబో అనే గర్భిణీ మహిళలను డెలివరీ నిమిత్తం రాజేంద్రపాలెం పిహెచ్సికి ఫీడర్ అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యలో అనుకోకుండా డెలివరీ అయిన విషయం పాఠకులకు విధితమే.ఖచ్చితమైన డెలివరీ తారీకు నిర్ధారించకపోవడం వలన ఇలా అనుకోకుండా డెలివరీలు అయ్యాయి. అత్యవసర పరిస్థితులలో డెలివరీ నిమిత్తం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణీ లను మైదాన ప్రాంతాలకు రిఫర్ చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా




మైదాన ప్రాంతలకు వెళ్లేందుకు గర్భిణీలు విముఖత చూపుతున్నారు. ఈ పరిస్థితులలో పలువురు గిరిజన గర్భిణీ మహిళలు ఇంటి వద్ద పురుడు పోసుకొని ప్రమాదాలకు గురయ్యారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తడానికి ప్రధాన కారణం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా డాక్టర్ లేకపోవడం, పి .హెచ్. ఎన్ ,హెచ్. వి ,ఏ.ఎన్.ఎం .లు పర్యవేక్షణ లోపం గా పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్న మహిళ డాక్టర్ను బదిలీ చేశారు, ప్రస్తుతము ఉన్న డాక్టర్ విధులను పట్టించుకోవడం మానేశారు ఉన్నతాధికారులు. అనుదినము రోగులతో రద్దీగా ఉన్న మండల కేంద్ర పి హెచ్ సి లో విధులు నిర్వహించవలసిన ఒక్కగాని ఒక్క డాక్టర్ వారంలో ఒక్కరోజు దర్శనం ఇవ్వకపోవడం శోచనీయం. మెడికల్ ఆఫీసర్(డ్రాయింగ్ ఆఫీసర్) ఆరోగ్య కేంద్రానికి సక్రమంగా రాకపోవడంతో కిందిస్థాయి ఆరోగ్య సిబ్బంది విధుల పట్ల అశ్రద్ధ వైఖరి కనభరుస్తున్నారు.మండల కేంద్ర బీహెచ్సిలో సంవత్సరములు తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతుంది. స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పలు పర్యాయములు ఉన్నతాధికారులకు వినతి పత్రాల ద్వారా,పత్రికల ద్వారా ప్రజలు మొరపెట్టుకున్నప్పటికి స్పందించకపోవడం గమనార్హం. ఈ పరిస్థితులలో మండల ప్రజలకు రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి సరైన వైద్య సేవలు కరువయ్యాయి.

# బంగారం పేటలో ఆదివాసిలకు గిరిజనేతరులకు మధ్య మొదలైన భూ పోరాటం





**అక్షరవిజేత , కొయ్యూరు :**అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం బంగారం పేట లో ఆదివాసీల గిరిజనేతరుల మధ్య భూ వివాదం పై వీఆర్వో జోగులమ్మ, సచివాలయం సర్వేయర్ ,మహిళా పోలీస్, ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు..ఈ సందర్భంగా గొలుగొండ మండలం కేడీ పేట గ్రామస్తులు దుళ్ళ శ్రీనివాసరావు, దలే కావమ్మ అనే గిరిజనేతరులు మాకు బంగారం పేటలో సర్వే నెంబర్ 90 లో 14 ఎకరాల 31 సెంట్లు భూమి 1963 లో మా పూర్వి కులు నర్సీపట్నం లో ఉండే గిరిజనేతరుల వద్ద కొనుగోలు చేసారు. ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. శిస్తు కడుతున్నాము, రెవెన్యూ అధికారులు వెబ్ ల్యాండ్ లో నమోదు చేసి పట్టాలు(,1బి బీ ) ఇవ్వడం జరిగింది. అని చెప్పడం జరిగింది . ఆదివాసి అయిన మాదల తిరుపతయ్య పేరున అడంగల్ లో సర్వే నెంబర్ 90 లో 14 ఎకరాల 31 సెంట్లు భూమి నమోదు అయి ఉంది. మా పూర్వీకులు ఎవరికి అమ్మినట్లు లేదు అందుకు మా భూమి కొనుగోలు చేసి నట్లు లేదు. 5 షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్నందున గిరిజనేతరులు. భూమి కొనుగోలు చేయడం గానీ సాగు చేయడానికి లేదు అందుకు ఈ భూమి మాది అంటూ మాదల తిరుపతయ్య వారసులు మాదల లోవకు మార్ గిరిజనేతరులకు అడ్డు పడడం జరిగింది.విఆర్వో మాట్లాడుతూ ఇరు వర్గాల వాగ్వాదం తో ఇద్దరు వాదనలు రిపోర్ట్ రాసి మండల తహసీల్దార్ కు తెలియ పరుస్తాను అతను ఫైనల్ గా ఈ సమస్యను పరిస్కరించాలని అన్నారు. అలాగే ఆదివాసి జే ఏ సి జిల్లా కమిటీ సభ్యులు ఎస్ అశోక్ లాల్, పాడి లవ రాజు,ఉల్లి సూరిబాబు మాట్లాడుతూ ఆదివాసీలకు గిరిజనేతరుల కు మధ్య భూ పోరాటం మండలంలో మొదలైంది అడుగు నెల కూడా గిరిజ నేతరులకు వదిలేది లేదు అని అన్నారు.

ఈ కార్యక్రమం లో,ఎంపీటిసి విరవాడ దేవుడు,మాజీ ఎంపీటిసి పాంగి చిట్టి బాబు,సర్పంచ్ పాంగి రాజు బాబు,పీసా కమిటీ సభ్యులు సెగ్గె సోమరాజు,కూడారాజు,రావణాపల్లి సర్పంచ్కే చంద్రరావు, అంతాడ సర్పంచ్సుర్ల చంద్రరావు, సతీష్,మాదల సత్యనారా యణ,పాంగి చంద్రరావు,పాంగి నానిబాబు,కే రామకృష్ణ, పాంగి రాజుబాబు, మాదల శేఖరబాబు, మాదరమేష్, ఉల్లి నాగరాజు,లోత చిట్టి బాబు పాల్గొన్నారు.

# సంజీవయ్య నగర్ పాఠశాలలో ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం





**అక్షరవిజేత , గోకవరం :**ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీపీ ప్రాథమికోన్నత పాఠశాల సంజీవయ్య నగర్ లో ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ మాస్టారు డి.సి హెచ్.కే బాబాజీ రెడ్డి పిచ్చుకలు ఇంటివద్ద ఎల్లప్పుడు తమ ఆహారమైన దాన్యం, గంట్లు, బియ్యం మొదలైన గింజలు తినడానికి కేవలం వాటర్ బాటిల్,చెక్క గంటను ఉపయోగించి ఒక పరికరమును పాఠశాలలో ప్రదర్శించారు.ఈ పరికరమును అతి తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చని, పిల్లలందరూ తమ ఇంటి వద్ద సులభంగా తయారు చేసుకుని, అంతరించిపోతున్న పిచ్చుకల జాతిని పరిరక్షించాలని, జీవవైవిధ్యం కోసం కృషి చేయాలని, ఇది అందరి బాధ్యత అని తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే వెంకటరమణ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుండి పర్యావరణ పరిరక్షణ మీద ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాబాజీ రెడ్డి మాస్టారు తయారు చేసిన పరికరము పిచ్చుకల సంరక్షణ కు ఎంతో ఉపయోగకరంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థాయిలో పర్యావరణ పిచ్చుకల సంరక్షణ అంశంపై వ్యాసరచన,డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించి విజేతలకు ప్రధానోపాధ్యాయులు,సహెూ ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.



# సారు.. ఇరుక వంతెన వద్ద జర భద్రం..

### శిధిల స్థాయికి చేరుకున్న బ్రిటిష్ కాలం నాటి వంతెన
### పట్టించుకోని అధికారులు.. నాయకులు..
### ప్రమాదం మాటున వాహనదారులు
### పురాతన వంతెనపై భయంతో ప్రయాణం
### 115 సంవత్సరాలు నాటి పురాతన వంతెన





**అక్షరవిజేత. గోకవరం :** ఏజెన్సీ ముఖద్వారమైన గోకవరం మండలంలో దేవిచౌక్ సమీపంలో ఉన్న 115 సంవత్సరాల బ్రిటిష్ కాలం నాటి ఇరుకు వంతెన వద్ద ప్రతిరోజు వాహన దారులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో శ్రీకారం చుట్టిన ఈ వంతెన నిర్మాణ పనులు మొదలుపెట్టి కొన్ని రోజులకే నిలిపివేశారు. అప్పట్లో అధికారుల లోపంతో డాక్యుమెంట్ సృష్టించిన కొంతమంది కబ్జాదారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.అంతే ఇంకేముంది నిర్మాణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా వంతెన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రాజమండ్రి నుంచి భద్రాచలం వరకు వెళ్లాలన్న ఇదే ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ మరింత ఎక్కువయింది. భారీ వాహనాలు మలుపు తిరిగేటప్పుడు వంతెనకు ఇరువైపులు ఉన్న తూములు వాహనాల రాపిడికి విరిగిపోవడంతో.ఆ పురాతన వంతెన మరింత ప్రమాదకరంగా మారింది.ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఇరిగిపోయిన తూములు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నామని భయాందోళన చెందుతున్నారు. అంతేకాకుండా కొన్ని సంవత్సరాల క్రితం ఈ ఇరుకువంతెన పై ప్రయాణం చేస్తూ..వాహనదారులు కూడా ప్రాణాలు కోల్పోయారు. అంత ప్రమాదకరంగా ఉన్న ఈ వంతెనను ఎవరు ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం సమయాల్లో ఎక్కువగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి పలు దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం సమయాల్లో పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగస్తులు, పాఠశాలలకు, కాలేజీలకు, వెళ్లే విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో నైనా వాహనదారులకు ప్రయాణికులకు గ్రామ ప్రజలకు విముక్తి కలిగిస్తారేమో చూద్దాం.

# జిల్లాలోని అన్ని మండలాల్లో 55.37 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు పనులు ప్రారంభించి, నేటికి 53.54 కిలోమీటర్లు సిమెంట్ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసాం...






### 99.27 శాతం లక్ష్యాన్ని సాధించాం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి....

**అక్షరవిజేత,భీమవరం:** రాష్ట్ర సచివాలయం నుండి శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేప ట్టిన పలు అభివృద్ధి కార్యక్ర మాలు సిమెంట్ రోడ్లు, గోకుల్ షెడ్లు, ఫారం పాండ్స్ పురోగ తిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డ్వామా పి.డి డాక్టర్ కేసిహెచ్ అప్పా రావు,పంచాయతీరాజ్ ఇంజ నీరింగ్ అధికారి కె.శ్రీనివా సరావు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో భాగంగా 57.91 లక్షల కుటుంబాలకు 97.42 లక్షల మంది ఉపాధి కూలీలకు పని కల్పించామన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపాధి కూలీలు ఉదయం తొందరగా పని ప్రదేశాలకు హాజరై ఉదయం 11.00 గం.ల లోపు పని ముగించాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రత వలన పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు త్రాగునీరు, షెడ్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మూడువేల 346 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లను పూర్తి చేశామన్నారు. మార్చి నెలాఖరు నాటికి వివిధ దశలలో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధించిన అధికారులతో కలసి పాల్గొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అన్ని మండలాల్లో కలిపి 55.37 కిలోమీటర్లు సిమెంట్ రోడ్ల పనులు మొదలుపెట్టి ఇప్పటివరకు 53.54 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు నిర్మించి 99.27 శాతం పనులును పూర్తి చేసి రాష్ట్రంలో మూడవ స్థానం లో ఉండటంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సిమెంట్ రోడ్లు మిగిలి ఉన్న కొద్దిపాటి పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఈరోజు వరకు ఒక లక్ష 1,977 కుటుంబాలకు చెందిన ఒక లక్ష 46,780 మందికి 36 లక్షల 45,149 పని దినాలు కల్పించగా 3,397 కుటుంబాలకు వంద రోజులు పని కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 950 గోకుల్ షెడ్లు మంజూరు అయి పనులు చేపట్టగా ఇప్పటివరకు 354 గోకుల్ షెడ్లుపనులు పూర్తిఅయ్యాయన్నారు. 556 గోకుల్ షెడ్లు పనులు పురోగ తిలో ఉన్నాయని అన్నారు. వివిధ దశలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడా నికి సంబంధిత అధికారులు ఆదేశించినట్లు తెలిపారు.వీడి యో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ డా.కెసి హెచ్అప్పారావు,పంచాయతీరాజ్ ఎస్ఇ కె.శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ బి.నాగేశ్వరరావు,తది తరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న వివిధ సర్వేలకు నిర్ణీత వ్యవధిలో పూర్తి చేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలి...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...





**అక్షరవిజేత,భీమవరం:** శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వర్క్ ఫ్రం హోం, మిస్సింగ్ సిటిజన్స్, ఎన్ పిసిఐ, ఈ కేవైసీ, పిల్లల ఆధార్ నమోదు, జియో ట్యాగింగ్, అంశాలపై మండల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కొన్ని అంశాలలో ముందు వరుసలో ఉన్నామని, మరి కొన్ని అంశాలలో దిగు స్థాయిలో ఉన్నామన్నారు. సంబంధించిన పెండింగ్ ఫైల్స్ ను సత్వరమే పరిష్కరిం చాలన్నారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడోలు ప్రతిరోజు సమీక్షిం చాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఇంకను 10,748 వేల మంది పిల్లలు ఆధార్ నమోదు కాలేదని సత్వరమే ఆధార్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వర్క్ ఫ్రం హెూం సర్వే పురోగతి చాలా తక్కువ ఉందని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మిస్సింగ్ సిటిజన్స్ డేటాలో 16,984 మంది వివరాలను తెలుసుకొని సాధ్యమైనంత వరకు నమోదు చేయాలని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ వెలుపల నివసిస్తున్న 58,062 మంది డేటాను సేకరించాలన్నారు. ప్రభుత్వ పథకాలు పొందుచున్న లబ్ధిదారుల అకౌంట్లను ఎన్ పిసిఐ బ్యాంకు లింకేజి ఇంకా పూర్తి చేయవలసిన 2,02,954 అక్కౌంట్ ల అనుసంధానాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. అసంఘటిత కార్మికులకు ప్రయోజనాలను కల్పించేందుకు ఈశ్రమ పోస్టర్ నందు నూరు శాతం కార్మికుల నమోదును పూర్తి చేయాల న్నారు.

# జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎండ తీవ్రత నుండి ప్రజలకు రక్షణ కల్పించేందుకు మందస్తు చర్యలను చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి...



**అక్షరవిజేత,భీమవరం:** శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రోజురోజుకీ పెరుగుతున్న ఎండ తీవ్రత నుండి రక్షణ పొందేందుకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై గూగుల్ మీట్ ద్వారా వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్ స్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల మధ్య ఎవరు ఎండలో తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు వినియోగిం చాలన్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాల న్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడ్డతో వళ్ళు తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు అందజేయాల న్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయం తో పనిచేయాల్సి ఉందని పలు సూచనలు చేశారు.ఈ గూగుల్ మీట్ లో జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి లో మరో పొగాకు బేరన్ దగ్ధం



**అక్షర విజేత జీలుగుమిల్లి:** జీలుగుమిల్లి మండలం ముత్యాలమ్మ గుడి సమీపంలో పొగాకు బ్యారన్ శుక్రవారం రాత్రి దగ్ధమైంది. బ్యానర్లలో పొగాకు అల్లిన కర్రను క్యూరింగ్ జరుగుతుండగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పొంద్రు అప్పన్న కి చెందిన పొగాకు ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి బ్యారన్ మొత్తం అగ్నికి ఆహుతైంది.బ్యారన్ లోని పొగాకు తో పాటు సామాగ్రి కూడ దగ్ధమైనట్లు తెలిపారు. ప్రమాదంలో సుమారు రూ. 2. 5లక్షల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను అదుపు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈ పక్షి గూడును మీ ఇంట్లో ఉందా.. ఎంత అద్భుతమో తెలుసా..! శని దోష నివారణ సహా అనేక ప్రయోజనాలు



జ్యోతిషశాస్త్రంలో జంతువులు మరియు పక్షులను చాలా ముఖ్యమైనవిగా భావిస్తారు. జ్యోతిష శాస్త్రంలో, పక్షి గూడు చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఈ పక్షిని వీవర్ బర్డ్ అని పిలుస్తారు. ఇవి చిన్నవి.. పిచ్చుక పరిమాణంలో ఉంటాయి, ఇవి అసాధారణమైన గూళ్ళు నిర్మించే సామర్థ్యంతో ప్రసిద్ధి చెందాయి. ఈ పక్షుల గూళ్ళు చాలా కళాత్మకంగా కనిపిస్తాయి. వీటి గూళ్ళు ఇంట్లో ఉండడం వలన ఆనందం, శాంతి నెలకొంటుందని నమ్మకం.రంగురంగుల ఈకలతో అందంగా కనిపించే వీవర్ బర్డ్ కట్టుకునే గూళ్ళను శ్రేయస్సుకు చిహ్నంగా భావిస్తారు. ఈ పక్షి ఎక్కడ గూడు కట్టుకుంటుందో అక్కడ లక్ష్మీదేవి తన ఆశీస్సులు కురిపిస్తుందని అంటారు.కష్టపడి పనిచేయడాన్ని మరియు క్రమం తప్పకుండా కృషి చేయడాన్ని ప్రోత్సహించే గూడు ఇంటికి ఆర్థిక వృద్ధిని తీసుకురావడం ప్రారంభిస్తుంది. ఇంట్లో ఆర్థిక సమస్యలు ఉంటే, చెరకు గూడు ప్రతికూల శక్తిని తొలగించి సంపదను పెంచుతుంది.పక్షుల కిలకిలరావాలు మనశ్శాంతిని కలిగిస్తాయి. ఇంట్లో సానుకూల శక్తి ప్రవాహాన్ని పెంచుతాయి. ఇంట్లో ఈ పిచ్చుక గూడు ఉంటే ఆ కుటుంబంలో ఆనందం, శాంతి ఉంటాయి. వైవాహిక జీవితంలోని సంబంధాలు మధురంగా మారతాయి.శని మహాదశ లేదా శని దోషంతో బాధపడేవారి ఇంట్లో ఈ పిచ్చుక గూడు పెట్టుకోవడం శుభప్రదంగా పరిగణించబడుతుంది.జాతకంలో రాహువు లేదా కేతువు ప్రభావం ప్రతికూలంగా ఉంటే.. ఈ ప్రభావం నుంచి రక్షణ పొందడంలో కూడా ఆ గూడు ఉపయోగకరంగా ఉంటుంది.ఇంట్లో పక్షి గృహం ఉండటం వల్ల ప్రకృతితో సంబంధం పెరుగుతుంది. ఈ పక్షి గూడు శ్రేయస్సుకు చిహ్నంగా పరిగణించబడుతుంది. మనసుకు తాజాదనాన్ని, ఆనందాన్ని కలిగిస్తుంది.పక్షి గూడు చెడు దృష్టి నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఇంటి ప్రధాన ద్వారం లేదా బాల్కనీ వద్ద పక్షి గూడు ఉంటే శత్రువుల ప్రభావం, ప్రతికూల శక్తులు తగ్గుతాయని నమ్ముతారు.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఇంట్లో సుఖ సంతోషాలు కావాలంటే ఈ పక్షి గూడు సరైన స్థలంలో ఉంచడం ద్వారా కూడా సానుకూల శక్తిని పెంచుకోవచ్చు

# బల్లులు పోట్లాడుకుంటే ఆ ఇంటికి అరిష్టమా.. బల్లి శాస్త్రం ఏం చెప్తుంది..?

కొన్నిసార్లు బల్లులు వాటి పిల్లలు ఇంట్లో తిరుగుతూ ఉండటాన్ని చూస్తాం. మీ ఇంటి చుట్టూ బల్లి పిల్లలు తిరుగుతుంటే, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఇది మీకు చాలా శుభసూచకం. భవిష్యత్తులో ఒక గొప్ప శుభ ఘట్టం జరగబోతోందని కూడా ఇది సూచిస్తోంది.అవి ఇంట్లో కనిపించడం వల్ల ఆ ఇంటికి ఏం జరుగుతుంది. వీటి వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో చూద్దాం.ఇంట్లో బల్లులు కనిపించడం సహజమే. కొందరు వీటికి భయపడి బయటకు తరిమేస్తుంటారు. కానీ, జ్యోతిష్య శాస్త్రంలో బల్లులకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇవి ఇంట్లో తిరగడం ఎన్నో సంకేతాలను తెలియజేస్తాయని శాస్త్రం చెప్తోంది. ఇవి ఒంటి మీద పడటం నుంచి కంటికి కనిపించడం వరకు ప్రతి చర్యకు ఏదో ఒక కారణం ఉంటుందని చెప్తున్నారు. మనం తేలిగ్గా తీసుకునే ఈ అంశం వెనకున్న విషయమేంటో తెలుసుకుందాం.
ఒకటి కంటే ఎక్కువ బల్లి పిల్లలను కలిసి చూడటం చాలా మంచి సంకేతం. ఇంట్లో మగ, ఆడ బల్లులు చేరడం వల్ల భార్యాభర్తల ఐక్యత బలపడుతుంది. దీపావళి రోజు ఇంట్లో బల్లి కనిపిస్తే చాలా శుభం కలుగుతుందని నమ్ముతారు.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, బల్లి.. లక్ష్మీ దేవిని సూచిస్తుంది. కాబట్టి బల్లిని చూసిన ప్రతిసారి మీ ఆర్థిక సమస్యలు, కష్టాలు తీరిపోతాయని చెబుతారు.చాలా మంది బల్లులను చూసి భయపడతారు, కానీ జ్యోతిష్యం మరియు వాస్తు శాస్త్రం ప్రకారం, ఇంట్లో బల్లిని చూడటం కొన్ని ప్రత్యేక సంకేతాలను ఇస్తుంది.కాబట్టి ఇంట్లోకి బల్లి రాక శుభమా లేక అశుభమా, అది దేనిని సూచిస్తుందో తెలుసుకుందాం.వాస్తు శాస్త్రం ప్రకారం, మీ ఇంటి గోడపై బల్లిని చూడటం మీ జీవితంలో కొత్తగా ఏదో జరుగుతుందని సూచిస్తుంది.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, ఇంట్లో బల్లిని చూడటం సంపద మరియు శ్రేయస్సుకు సంకేతం, మరియు ఆలయంలో బల్లిని చూడటం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.
కొత్త ఇంట్లోకి అడుగుపెట్టేటప్పుడు బల్లి రావడం పూర్వీకుల రాకకు సంకేతంగా భావిస్తారు.
ఇంట్లో పైకప్పు నుండి బల్లి పడటం కూడా శుభ సంకేతంగా పరిగణించబడుతుంది, ఇది ఆర్థిక ప్రయోజనాలకు దారితీస్తుంది.బాత్రూంలో బల్లిని చూడటం కూడా శుభ సంకేతంగా పరిగణించబడుతుంది, ఇది భవిష్యత్తులో ఇబ్బందులను అధిగమించి సంపదను పొందే అవకాశాన్ని సూచిస్తుంది.రెండు లేదా అంతకంటే ఎక్కువ బల్లులు పోట్లాడుకోవడం చూడటం అశుభంగా పరిగణించబడుతుంది, ఇది ఇంట్లో విభేదాలు మరియు తగాదాలను సూచిస్తుంది.
నల్ల బల్లిని చూడటం అసంతృప్తికి సంకేతంగా పరిగణించబడుతుంది, ఇది ఆర్థిక నష్టానికి సంకేతం కావచ్చు.తోక లేని బల్లి ఇంట్లోకి ప్రవేశించడం అశుభమని భావిస్తారు, ఇది శత్రువులు విజయం సాధిస్తారని సూచిస్తుంది.

# మిథున్ రెడ్డికి బిగ్ షాక్...
## అరెస్టుకు మార్గం సుగమం అయ్యిందా



**అమరావతి** :గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ లో అక్రమాలు పెద్ద ఎత్తున చోటు చేసుకున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై కూటమి ప్రభుత్వం శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఈ సమయంలో సీఐడీ కేసు నమోదు చేసింది.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసింది. దీంతో... పునాదులు కదిలే అవకాశం ఉందనే కామెంట్లు వినిపించాయి.ఈ సమయంలో... గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వ్యవహారంలో వైసీపీ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి గురువారం హైకోర్టు ఆశ్రయించారు. గత ఏడాది సెప్టెంబర్ 23న సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ హైకోర్టులో అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు.తనను ఈ కేసులో నిందితుడిగా చేర్చినట్లు మీడియాలో కథనాలు వచ్చాయని అన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఎంపీ మిథున్ రెడ్డికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది ఈ కేసులో తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకొంది.అవును... గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రక రకాల మద్యం బ్రాండ్లు తీసుకొచ్చి వేల కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు.. అప్పటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొందరిపై బలమైన ఆరోపణలు వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై ఇప్పటికే సీఐడీ కేసు కూడా నమోదు చేసింది.ఈ కేసులోనే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోరగా...

హైకోర్టు తోసిపుచ్చింది. మిథున్ రెడ్డికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని హైకోర్టు తేల్చి చెప్పింది ఇదే సమయంలో... కేసుకు సంబంధించిన పూర్తి వివరలు సమర్పించాలని సీఐడీని ఆదేశిస్తూ.. విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

# 116 ఏళ్లనాటి బ్రిటిష్ చట్టానికి సెలవు..
## మహిళలకు ఇకపై కొత్త కొలువు



**బెంగాల్** :ఈ రోజుల్లో మహిళలు అన్ని విషయాల్లో పోటీ పడుతున్నారు.. పురుషులతో సమానంగా పెర్ఫార్మెన్స్ చేస్తున్నారని అంటారు! అయిన ప్పటికీ కొన్ని ఉద్యోగాలు చేయడానికి మాత్రం వారికి అనుమతి దొరకడం లేదు! ఈ సమయంలో.. ఆ లోటు కూడా లేకుండా బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ సంచలన బిల్లుకు ఆమోదం తెలిపింది. దీంతో.. ఇకపై బార్లలో మహిళలు కనిపించనున్నారు!అవును... బార్లలో మహిళలు పనిచేయవచ్చని బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకొంది. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా స్పందించిన బెంగాల్ మంత్రి చంద్రిమ భట్టాచార్య... మహిళల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు బెంగాల్ ఎక్సైజ్ యాక్ట్ - 1909 ఆటంకంగా మారిందని అన్నారు.అందుకే దాన్ని సవరించినట్లు తెలిపారు. ఫలితంగా... ఇకపై బార్లలో ఉపాధి అవకాశాలకు ఆడ, మగ అనే విభేదాలు లేవని అన్నారు.. తమ ప్రభుత్వానికి ఉపాధి అవకాశాల్లో ఈ తరహా తారతమ్యాలు లేవని నొక్కి చెప్పారు. ఇక.. తక్షణమే ఈ బిల్లు రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి రానుందని మంత్రి చంద్రిమ భట్టాచార్య తెలిపారు.కాగా... తాజాగా పశ్చిమ బెంగాల్ లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఆమోదించిన సవరణ 116 ఏళ్ల నాటిది. ఇందులో భాగంగా... కోల్ కతా (అప్పటి కలకత్తా) భారతదేశానికి రాజధానిగా ఉన్న సమయంలో 1909లో బెంగాల్ ఎక్సైజ్ చట్టం ద్వారా బ్రిటిష్ వారు ఈ నిషేధాన్ని విధించారు. దీన్ని తాజా ప్రభుత్వం ఎత్తివేసింది!

# అమెరికా నుంచి హర్యానాకు మరో ఫ్లైట్
## ఈ సారి ఎంతమందంటే



**అమెరికా** :అక్రమ మార్గంలో అగ్రరాజ్యంలోకి అడుగుపెట్టిన వారిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతోన్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ 2.0లో భాగంగా... అక్రమ వలసదారులు కనిపిస్తే చాలు ప్యాక్ చేసి, సైనిక విమానంలో ఎక్కించి, వారి వారి దేశాలకు పంపించేస్తున్నారు అమెరికా అధికారులు. ఈ సమయంలో భారత్ కు మరో విమానం రాబోతోంది అవును... అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులైన భారతీయులను అగ్రరాజ్యం ప్రత్యేక సైనిక విమానంలో భారత్ కు విడతలవారీగా పంపిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో అమెరికా సైనిక విమానం హర్యానాలో ల్యాండ్ అవుతోంది. ఈ సమయంలో తాజాగా అక్రమ వలసలపై అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. లిఖితపూర్వక సమాధానమిచ్చింది.ఇందులో భాగంగా... అమెరికాలో చట్టవ్యతిరేకంగా నివాసం ఉంటున్న వారిలో మరో 295 మంది భారతీయులు త్వరలో స్వదేశానికి రానున్నారని.. ఈ మేరకు సంబంధిత ఏజెన్సీలు వారి వారి వివరాలను పరిశీలిస్తున్నాయని విదేశాంగశాఖ పేర్కొంది.
ఇదే సమయంలో... అమెరికా నుంచి భారత్ కు పంపబడుతోన వలసదారుల పట్ల అక్కడి అధికారులు వ్యవహరించిన తీరుపైనా కేంద్రం స్పందించింది. ఫిబ్రవరి 5న తొలిసారి భారత్ కు పంపించిన అక్రమ వలసదారుల చేతులు, కాళ్లకు సంకెళ్లు వేయడం, గొలుసులతో కట్టిన విషయాన్ని లేవనెత్తినట్లు తెలిపింది. దీనికి అమెరికా కూడా సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించింది.ఇదే సమయంలో... ఫిబ్రవరి 5న జరిగిన చర్య వల్ల భారత్ నుంచి వినిపించిన ఆందోళన తర్వాత ఫిబ్రవరి 15, 16 తేదీల్లో పంపించిన వలసదారుల్లో మహిళలు, చిన్నరులకు సంకెళ్లు వేయలేదని అమెరికా ధృవీకరించిందని.. అదేవిధంగా... స్వదేశానికి చేరుకున్న వలసదారులతో చర్చించి మన అధికారులు కూడా దీన్ని కన్ ఫాం చేసుకున్నారని తెలిపింది. కాగా... ఈ ఏడాది ఫిబ్రవరి 5 నుంచి సుమారు 388 మంది భారతదేశ అక్రమ వలసదారులను అమెరికా సైనిక విమానాల్లో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. వీరిలో అత్యధికంగా పంజాబ్ వాసులు 40% మంది.. హర్యానాకు చెందినవారు 34% మంది ఉన్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో త్వరలో మరో 295 మంది రానున్నారని కేంద్రం తెలిపింది.

# భర్త హత్య కేసు: ప్రియుడివి క్షుద్రపూజలు



**హైదరాబాద్** :రోజు రోజుకీ మానవ సంబంధాలు మాయమైపోతున్నాయి.. మానవ సంబం ధాలే కాదు అసలు మనిషన్నవాడే నేటి సమాజంలో మాయమైపోతున్నాడే సం దేహం, పలు సంఘటనలను చూసినప్పుడు అనిపిస్తుందని అంటారు. ఇటీవల మీరట్ లో మాజీ మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ ను అతని భార్య, ఆమె ప్రియుడు కలిసి హత్య చేసిన ఘటనతో ఇలాంటి ఇలాంటి సందేహాలే వస్తున్నాయని అంటున్నారు.అవును... మీరట్ లో మాజీ మర్చంట్ నేవీ అధికారిని అతని భార్య, ఆమె ప్రియుడు హత్య చేసిన కేసులో భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగా... సౌరభ్ తల, చేతులను ఆమె ప్రియుడు సాహిల్ తన గదికి తీసుకెళ్లాడని చెబుతున్నారు. క్షుద్రపూజలు చెయడానికి అయ్యి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.పైగా అతడి గదిలో ఓ పిల్లి కూడా ఉందని చెబుతున్నారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో డ్రగ్స్ కు బానిసైన సాహిల్.. అతీంద్రీయ శక్తులను నమ్ముతాడని, ఇతరులతో చాలా అరుదుగా మాట్లాడతాడని.. ఎక్కువసమయం ఒంటరిగా ఇంట్లోనే గడిపేవాడని.. అతని తల్లి చాలా కాలం క్రితమే చనిపోయిందని దర్యాప్తులో తేలిందని చెబుతున్నారు.ఇక బాధితుడు సౌరభ్ భార్య ముస్కాన్ విషయానికొస్తే... ఆమెకు బాలీవుడ్ నటిగా మారాలని బలమైన కోరిక ఉందని, దానికోసం ఆమె చాలాసార్లు ఇంటి నుంచి పారిపోయిందని, దీనివల్ల కూడా దంపతుల మధ్య వాదనలు జరిగాయని చెబుతున్నారు.




# గోకవరంలో జోరుగా మట్టి మాఫియా..

- ఏంటి ఈ దారుణం అని గ్రామస్తులు అడిగితే బడ నాయకులతో చెప్పామంటున్నారు
- అర్ధరాత్రులు అనుమతులు లేకుండా మట్టి తరలింపు
- మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతుంటే బెంబేలెత్తుతున్న ప్రజలు
- ఎందుకు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడం లేదు



**అక్షరవిజేత ,గోకవరం** :కొంతకాలం సైలెంట్ గా ఉన్న మట్టి మాఫియా దారులు ఇప్పుడు చెలరేగిపోతున్నారు. వీరికి ఎక్కడ నుంచి ఎంత ధైర్యం వచ్చిందని గ్రామస్తుల్లో ప్రశ్నల వర్షం కురుస్తున్నాయి. మండలంలో ఎక్కడ చూసినా ఏదో పక్క ట్రాక్టర్లు గాని లారీలు గాని అక్రమంగా మట్టిని తరలిస్తూ కనిపిస్తూనే ఉన్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా బడా నాయకుల పేరుతో చలామణి అవుతున్న మట్టి మాఫియా దారుల పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అర్ధరాత్రులు మైనర్ బాలురు లు మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతుంటే రోడ్డుపై ప్రయాణం చేస్తున్న పలువురు భయాందోళన చెందుతున్నారు. గోకవరం మండలంలో గంగంపాలెం సమీపంలో ఇటీవల కొంతమంది అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తుంటే గ్రామస్తులు వివరణ కోరగా మాకు పర్మిషన్ ఉన్నాయని దర్జాగా జవాబు ఇచ్చారు. సంబంధిత అధికారులు ఎలాంటి వారిపై నిఘా పెట్టి సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రి సమయంలోనే ఎందుకు మట్టిని తరలిస్తున్నారో ప్రశ్నార్థకం గానే మిగిలింది. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి కబ్జాలు గానీ మట్టి మాఫియా దారులకు చట్టపరమైన పనులకు తావు లేదన్నారని ప్రజలు చాలా సంతోషపడ్డారు. కానీ వీరు ఎవరి అండతండాలతో ఎలాంటి పనులకు పాల్పడుతున్నారు అనే అనుమానాలు గ్రామ ప్రజలలో చక్కర్లు కొడుతున్నాయి. ఇవే కాక చాలామంది అక్రమంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి భవనాలు నిర్మిస్తున్నారు. ఇవి కూడా ఎక్కడో కాదు ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోని ఇలాంటి కబ్జాలు జరుగుతున్నాయని అక్కడ నివసించే స్థానికులు అంటున్నారు. ఇప్పటివరకు ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి చేరాయో.. లేదో అనే అనుమానాలు కూడా ప్రజల్లో వస్తున్నాయి.




చేతులెత్తేసిన తహసీల్దార్...
మైనింగ్ కామనే అంటున్న అధికారులు..
ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..
కూటమి ప్రభుత్వ ఆశయాలకు తూట్లు...
చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు..
దూసుకుపోతున్న లారీలు ..
అర్ధరాత్రులు తవ్వకాలు..

# గోపాలపురంలో ఆగని భారీ మైనింగ్..

**అక్షర విజేత రావులపాలెం :**

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారు... రాష్ట్ర అభివృద్ధి కోసం కాళీగా ఉన్న ఖజానాను నింపేందుకు ఎంతో శ్రమిస్తూ... పరిశ్రమలు రాబట్టాలి అనే లక్ష్యంతో ఇటు ఢిల్లీ... అటు విదేశాలకు సైతం వెళ్లి వస్తున్నారు. ఒక పక్క కూటమి ప్రభుత్వంలోని మంత్రులంతా కష్టపడుతుంటే మరోపక్క ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతూ డా బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలంలో గోదావరి గర్భాన్ని కొల్లగొడుతూ మైనింగ్ మాఫియా యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రనకా...పగలనకా... అడ్డగోలుగా ఇసుకను బొండు మట్టి తరలిస్తున్న వాటిని అడ్డుకోవడంలో అదికారులు పూర్తి స్థాయిలో విఫలం అయ్యారు. పత్రికల్లో వార్తలు వచ్చినా... అటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా రాత్రుళ్లు తవ్వకాలు చూపడుతుంటే సదరు తహసీల్దారు మాత్రం నేను ఎస్పైకి చెప్పాను... వారు చూసుకుంటారు...
అని చేతులెత్తేశారు. అంటే మైనింగ్ఖ పర్మషన్లు ఉన్నాయా... లేదా అని చూడాల్సింది ఎవరు... ఒక మండల మేజిస్ట్రేట్ అలా మాట్లాడటం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటా అనేది వారికే తెలియాలి. మైనింగ్ జరగటం కామనే అని కొట్టి పడేశారు అంటే ఏ స్థాయిలో మైనింగ్ మాఫియా శాసిస్తుందో అర్థం అవుతుంది. అటు ఉన్నతాధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడకుంటే రాబోయే కాలంలో మైనింగ్ మాఫియా బరితెగించే ప్రమాదం లేకపోలేదు అని పలువురు పేర్కొంటున్నారు. గోపాలపురం ఇంత దారుణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా కూటమి ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలకు తావిస్తుంది...అందరి అండ తోనే మైనింగ్ జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు

# భర్తను చంపి బాడీతో ప్రియుడి బైక్ పై రైడ్

**ఉత్తర్ ప్రదేశ్** :ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ లోని మీరట్ లో మాజీ మర్చంట్ నేవీ అధికారిని.. అతని భార్య, ప్రియుడు కలిసి కరంగా హత్య చేసి, ముక్కలు చేసి, డ్రమ్ముల్లో పూడ్చి పెట్టిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన షాకింగ్ విషయాలు తెరపైకి వస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా.. భర్తను చంపి, అతడి డెడ్ బాడీని, ప్రియుడితో బైక్ పై తీసుకెళ్తున్న భార్య వీడియో తెరపైకి వచ్చింది.అవును... ప్రియుడితో కలిసి భర్తలను తుదముట్టిస్తోన్న భార్యల సంఖ్య ఇటీవల పెరుగుతోన్న సంగతి తెలిసిందే! తాజాగా హల్ చల్ చేస్తోన్న మీరట్ లో మాజీ మర్చంట్ నేవీ అధికారి హత్య కేసు ఇందుకు తాజా ఉదాహరణ కాగా.. తాజాగా భర్తను చంపి, సాక్ష్యాలను దాచడానికి అతని శరీరాన్ని తగలబెట్టిందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ వ్యవహారం తెరపైకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్ లోని జైపూర్ లో ధన్నాలాల్ సైని, గోపాలి



దేవి అనే దంపతులు ఉన్నారు. ఈ క్రమంలో గోపాలి దేవికి దీన్ దయాల్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది! ఈ విషయం గ్రహించిన ధన్నాలాల్ సైని... తన భార్యను నిలదీశాడు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్యా పెద్ద గొడవే జరిగింది!ఈ సమయంలో... విషయం ఘర్షణకు దారితీయడంతో గోపాలి దేవి, ఆమె ప్రియుడు దీన్ దయాల్ కలిసి ఇనుప రాడ్ తో ధన్నాలాల్ తలపై బలంగా బాదారు. దీంతో.. అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో... భర్త శవాన్ని ప్యాక్ చేసి ఒళ్లో పెట్టుకుని గోపాలి దేవి వెనుక కూర్చోగా.. ప్రియుడు బైక్ రైడ్ చేశాడు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో దర్శనమిచ్చాయి!కట్ చేస్తే... మార్చి 16న ఓ ప్రధాన రహదారి దగ్గర సగం కాలిన మృతదేహం ఉందనే సమాచారం పోలీసులకు అందింది. దీంతో... అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సమయంలో... బాధితుడిని హత్య చేసి, ఆధారాలు మాయం చేసేందుకు మృతదేహాన్ని కాల్చినట్లు సందేహించారు.ఈ సమయంలో రెండు రోజుల తర్వాత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com